# 25. అప్పడి నాయనారు

గురుభక్తి విషయంలో అప్పడి నాయనారును చెప్పి మరొకరి గూర్చి చెప్పాలి. ఆయన గురుభక్తి నిరుపమానము. గాఢ శివభక్తుడు. గృహస్తుగా తన ధర్మాన్ని జాగరూ కతతో నిర్వహించేవాడు. చోళదేశంలోని తింగలూరు బ్రాహ్మణుడాతడు.

అప్పడి అప్పారు ఖ్యాతి విన్నాడు. పల్లవరాజు అప్పారును శిక్షించి నట్లును, శిక్షగా అప్పారును బండరాయికి కట్టించి సముద్రములో పడవేస్తే దైవ కృపచే ఆ బండతేలి పోయి అప్పారును సురక్షితముగా తీరాన్ని చేర్చినదని మొదలైన కథలన్ని అప్పారు గురిం చి విన్నాడు. ఆయన పనులకు ముగ్ధుడై అప్పారును చూడకపోయినా అప్పారును తన గురువుగా నెంచుకొని గురుపూజా దురంధరుడయ్యాడు. పరమశివుడు భక్తుల యెడ కృపతో  సాధకులకు గురువుగా భాసిస్తాడు. అప్పడి సదా గురుపాద కమలములను ధ్యానిస్తూ వుండేవాడు. తన కుమారులకు వాగీశులని పెద్దవాగీశుడు చిన్ని వాగీశుడని పేర్లు పెట్టాడు. గుహోపకరణములకు, త్రవ్వించిన నూతులను, తటాకములకు, వేయించి న తోటలకు అన్ని ధర్మకార్యములకు గురువు గారిపేరు వాగీశునిధర్మము అని వుంచాడు.

అప్పరు ఒక రోజున తింగలూరు మీదుగా ప్రయాణం చేస్తున్నాడు. ఒక జలా శయం దగ్గరకు వెళ్లాడు. తన పేరే అంతటా కన్పడింది. ఆశ్చర్యపోయాడు. బాటసారుల నుండి తీర్థయాత్రికుల నుండి ఇవన్నీ అప్పడి నాయనారు నిర్మించినవే నని తెలిసింది. విస్మయంతో అప్పడి దగ్గరకు వెళ్లాడు. అప్పడి ఈ శివభక్తుని సాదరంగా బహునమ్రత తో ఆహ్వానించాడు. అప్పారు అప్పడిని పలుకరించి మహాశయా ! మిమ్ములను గూర్చి, మీ మంచి పనులగూర్చి పెక్కుమంది నుంచి విన్నాను. మీకు నా జోహారులర్పించ వచ్చాను. నాకు దయ యుంచి తెలుపండి. ఈ ధర్మ కార్యాలన్నిటిపైనా మీ పేరుంచ కుండా ఎవరిపేరో ఎందుకు పెట్టారు ? అని అడిగాడు. ఈ విధంగా అతిసామాన్యంగా అప్పరు అడిగేటప్పటికి - అప్పడికి ఒకింత కోపమేకల్గింది. స్నేహితుడా! నీవు శివభక్తుడి

విగా కన్పట్టుతున్నప్పటికి వాగీశుని గూర్చి ఏమీ తెలియనట్లు కన్పడుతున్నావు. పల్లవరాజు ఆయనను ఎన్నిబాధలు పెట్టాడు. దైవకృపచే ఎలా రక్షింపబడి శైవమత వ్యాప్తికి తోడ్ప డ్డాడో తెలియదా ? రాజుగారు అతనిని బండకు కట్టించి సముద్రములో త్రోయించిన సంగతి, ఎలా బండ తేలిపోయి ఆయన సురక్షితంగా తీరము చేరాడో నీవు వినలేదా ? ఎవరు నువ్వు ? అనిఅడిగాడు.

అప్పడి గురుభక్తితత్పరతకు అప్పారు చలించిపోయాడు. అప్పడితో నేను తీవ్ర రుగ్మతకు లోనయి శివుని పాదాలనాశ్రయించిన దీనుడను. పరమశివుని కృపచే ఆ తీవ్రరుగ్మతనుండి బయటపడి శైవమతానికి తిరిగివచ్చిన అల్పుడను అని అప్పారు అన్నాడు.

అప్పారు గురించి రెండు రకముల చిత్రణలను చూడుడు. అప్పడి అప్పారు యొక్క ఘనతను ముచ్చటించాడు. అప్పారు తన లొసగుల గూర్చి చెప్పాడు.

ఈ పై మాటలు ఆ శివభక్తుని నోట వినగానే అప్పడికి అర్థమైంది. తన గురువైన అప్పారుతోనే తాను స్వయముగా మాట్లాడుతున్నదని. తన గురువే తనయెదుట సాక్షాత్క రించాడని. అప్పడి అప్పారుకు ప్రణతులనర్పించి తాను తన భార్యకలిసి అప్పారును అర్చిం చారు. తమ నుండి బిక్షను తీసికొనవలసినదిగా అర్థించాడు. అప్పారు బిక్షకు అంగీక రించాడు. అప్పడి తనయుడు తోటలోనికి అంటె ఆకులు కోసుకుని తీసికొని వచ్చుటకు వెళ్లగా పాము అతనిని కరిచింది. ఆ తనయుడు గూడ శివభక్తుడే. అమ్మ చేతిలో ఆకుల నుంచుతూ పాము సంగతి చెప్పి మరణించాడు.

అప్పడి ఇది గమనించి అతిథికి ఆతిధ్యానికి భంగము కాకుండా దుఃఖము దిగ మింగుకొని అప్పారును భోజనానికి రమ్మని పిలిచాడు. అప్పారు అప్పడికి, అప్పడి భార్యకు భస్మమిచ్చి మీ పిల్లవానిని పిలువమన్నాడు. అప్పడి - అతను రాలేని పరిస్థితిలో వున్నాడని బదులు ఇచ్చాడు. అప్పారు అప్పడిని నిజం చెప్పమని నిలవదీశాడు. అప్పడి -నిజం చెప్పాడు. అప్పారు వెంటనే అప్పడిని తన తనయుడి శవాన్ని దేవాలయం ముందరకు తెమ్మన్నాడు. అక్కడ అప్పార్ ఒక పాటలో దేవుని వినుతించాడు. ఒక అద్భుతం జరిగింది. పిల్లవాడు నిదుర నుంచి లేచినట్లుగా లేచాడు. తల్లిదండ్రులు తప్ప అందరూ సంతోషిం

చారు. తల్లి దండ్రులు అతిథి భోజనమునకు ఆలస్యమయినదని చింతించారు. అప్పారు వెంటనే కూర్చొని భోజనము చేశాడు. అప్పారు అప్పడితో కొంత కాలమున్నాడు. అప్పారు ఎడ గురు భక్తి మూలాన్ని అప్పడికి శివసాయుజ్యమొచ్చింది.

***